జనం కోసం.. అక్షర సమరం

# ఇదీ సంగతి

18 మే 2026 | సోమవారం | హైదరాబాద్ | 4 పేజీలు




# అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

- రూ. 30 లక్షల విలువైన 206 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ. 2,14,600 నగదు రికవరీ

(సయ్యద్ మొబిన్, ఇదీ సంగతి)

హైదరాబాద్‌లోని గోల్కొండ జోన్ డీసీపీ జి. చంద్రమోహన్ ఐపీఎస్ మార్గదర్శకత్వంలో, గోషామహల్ డివిజన్ ఏసీపీ కె. చంద్రశేఖర్ రెడ్డి పర్యవేక్షణలో బేగం బజార్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. భరత్ కుమార్, డిటెక్టివ్ ఎస్ఐ కె. జగదీశ్వర్ రావు , క్రైమ్ బృందం అత్యంత చాకచక్యంగా వ్యవహరించి, ఒక ప్రమాదకరమైన అలవాటుగా మారిన ఇండ్ల దొంగతనాలు చేసే నిందితుడిని అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి సుమారు రూ. 30లక్షల విలువైన 206గ్రాముల బంగారు ఆభరణాలను, రూ. 2,14,600 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడి వివరాలు.. అమర్ సోన్‌కాంబ్లే ఫుట్‌పాత్ పక్కన, ఎన్.ఎమ్ గూడ, కిషన్ బాగ్, హైదరాబాద్.,స్వస్థలం: ఉద్గీర్ గ్రామం, లాతూర్ జిల్లా, మహారాష్ట్రగా గుర్తించారు. నిందితుడు అమర్ సోన్‌కాంబ్లే తల్లిదండ్రులు మహారాష్ట్రకు చెందినవారైనప్పటికీ, అతను హైదరాబాద్‌లోని కిషన్ బాగ్‌లోనే పుట్టి పెరిగాడు. చిన్న వయస్సులోనే మద్యం, సిగరెట్లు , పబ్బులకు తిరగడం వంటి విలాసవంతమైన అలవాట్లకు బానిసయ్యాడు. ఫంక్షన్ హాళ్లలో వెయిటర్‌గా వచ్చే సంపాదన తన జులాయి ఖర్చులకు సరిపోకపోవడంతో, సులభంగా డబ్బు సంపాదించడానికి దొంగతనాల మార్గాన్ని ఎంచుకున్నాడు. ఇప్పటివరకు ఇతనిపై హైదరాబాద్ నగరంలో (3) ఇండ్ల దొంగతనాలు , ఒక (1) పోక్సో కేసు నమోదై ఉన్నాయి. ఈ నెల 6వ తేదీన గోషామహల్, హిందీ నగర్ పరిధిలోని ఒక ఇంట్లో రాత్రి వేళ తాళాలు పగలగొట్టి దొంగతనం జరిగినట్లు బేగం బజార్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. బాధితుడు ఎమ్. కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం... బేగం బజార్, గోషామహల్, హిందీ నగర్‌లోని తన నివాసం నుండి సుమారు 235 గ్రాముల బంగారు ఆభరణాలు మరియు రూ. 10లక్షలు (పది లక్షల రూపాయల) నగదు చోరీకి గురైనట్లు తెలిపారు. ఈ ఫిర్యాదుపై బేగం బజార్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా బేగం బజార్ క్రైమ్ బృందం ఘటనా స్థలంలోని మరియు పరిసర ప్రాంతాలలోని సీసీటీవీ (జజుఎ) ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించింది. లభించిన ఆధారాల ఆధారంగా నిందితుడిని గుర్తించి, 17.05.2026 తేదీన నిందితుడు అమర్ సోన్‌కాంబ్లేను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు నేరాన్ని అంగీకరించగా, అతని వద్ద నుండి దొంగిలించబడిన సొత్తును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తక్కువ వ్యవధిలోనే కేసును చేధించి, నిందితుడిని పట్టుకోవడంలో మరియు దొంగిలించబడిన సొత్తును రికవరీ చేయడంలో కీలక పాత్ర పోషించిన బేగం బజార్ పోలీస్ సిబ్బందిని గోల్కొండ జోన్ డీసీపీ జి. చంద్రమోహన్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

## బక్రీద్ రోజున పరీక్షలు నిర్వహించడం అన్యాయం : బీఆర్ఎస్వీ

(హైదరాబాద్, ఇదీ సంగతి)



ముస్లింల పవిత్ర పండుగ అయిన ఈద్-ఉల్-అజ్హా(బక్రీద్) రోజున ఉస్మానియా యూనివర్సిటీ డిగ్రీ పరీక్షలు నిర్వహించాలనే నిర్ణయంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. మే 28న జరగనున్న పలు డిగ్రీ పరీక్షలను వెంటనే వాయిదా వేయాలని బీఆర్ ఎస్వీ జీహెచ్ఎంసీ కోఆర్డినేటర్, యువ ప్రతిపక్ష నాయకుడు అడ్వకేట్ మీర్ ఖుర్రం అలీ డిమాండ్ చేశారు. మీడియాతో మాట్లాడిన ఆయన, పండుగ రోజున పరీక్షలు నిర్వహించడం వేలాది మంది విద్యార్థుల మతపరమైన భావాలను, మానసిక ప్రశాంతతను పూర్తిగా నిర్లక్ష్యం చేసినట్టేనని మండిపడ్డారు. "విద్యార్థులు ఒకవైపు పండుగ ప్రార్థనలు, కుటుంబ కార్యక్రమాలు నిర్వహించాలా? లేక పరీక్షలు రాయాలా? ప్రభుత్వం మరియు యూనివర్సిటీ అధికారులు ఈ నిర్ణయాన్ని వెంటనే పునఃసమీక్షించాలి," అని అన్నారు.

***మే 28న నిర్వహించేందుకు షెడ్యూల్ చేసిన పరీక్షలు ఇవి:***

బీకాం 4వ సెమిస్టర్ - బిజినెస్ స్టాటిస్టిక్స్
బీకాం 6వ సెమిస్టర్ - అకౌంటింగ్ స్టాండర్డ్స్ �డ కార్పొరేట్ గవర్నెన్స్
బీఎస్సీ ఆనర్స్ 4వ సెమిస్టర్ -- కంప్యూటర్ సైన్స్ (బిగ్ డేటా)
బీఎస్సీ ఆనర్స్ 6వ సెమిస్టర్ -- ఆప్టిమైజేషన్ టెక్నిక్స్
బీఎస్సీ బయోమెడికల్ సైన్స్ 4వ సెమిస్టర్
బీఏ (జదీజా) 6వ సెమిస్టర్ -- మ్యాథమెటిక్స్
బీఎస్డబ్ల్యూ (జదీజా) 4వ సెమిస్టర్ -- సోషల్ వర్క్ మెథడాలజీ III

అడ్వకేట్ మీర్ ఖుర్రం అలీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ చీఫ్ సెక్రటరీ వెంటనే జోక్యం చేసుకుని విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పరీక్షలను వాయిదా వేయాలని కోరారు. "ఇది కేవలం ఒక మతానికి సంబంధించిన విషయం కాదు. ఇది విద్యార్థుల న్యాయం, సమాన గౌరవం, మరియు బాధ్యతాయుతమైన పాలనకు సంబంధించిన విషయం," అని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు చేపడతామని కూడా హెచ్చరించారు. ఇప్పటికే పలువురు విద్యార్థి సంఘాలు మరియు యువజన సంస్థలు బీఆర్ఎస్వీ డిమాండ్‌కు మద్దతు ప్రకటిస్తూ, బక్రీద్ రోజున పరీక్షలు నిర్వహించడం అన్యాయమని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి.

జనం కోసం.. అక్షర సమరం

# ఇదీ సంగతి

స్పెషల్ ఎడిషన్

Epaper.Edisangathi.com

సంపుటి: 4 - సంచిక: 264 | 18 మే 2026 | సోమవారం | 4 పేజీలు



## చిరుత పులి దాడిలో మూడు లేగ దూడలు మృతి

(కామారెడ్డి, ఇదీ సంగతి)

తాడ్వాయి మండలం నందివాడ పరిధిలోని సామ దుబ్బ .తండాలో రాత్రి చిరుత పులి దాడిలో మూడు లేగ దూడలు హతమయ్యాయి.తండాకు చెందిన రమావత్ రమేష్ లేగ దూడలను తండా పక్కనే ఉన్న తన పశువుల పాకలో కట్టివేసి ఉంచాడు. ఒక్కసారిగా రాత్రి సమయంలో కట్టివేసి ఉంచిన లేగ దూడలపై చిరుత పులి దాడి చేయడంతో .రెండు లేగ దూడలపై దాడి చేసి అక్కడే హతమార్చగా,మరో లేగ దూడను దూరంగా తీసుకువెళ్లి హతమార్చింది. ఈ దాడిలో రూ.95 వేల వరకు ఆస్థి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు.ఈ విషయమై బాధితుడు రమేష్ మాట్లాడుతూ.. తాను నిరుపేదనని కాయ కష్టం చేసి బ్రతుకుతున్నానని జరిగిన నష్టానికి అధికారులు స్పందించి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరారు , చిరుత దాడి పశువుల మృతి సంఘటన సర్పంచ్ జాదవ్ రేణుక గణపతి సంఘటన స్థలానికి చేరుకుని బాధితులను ఓదార్చారు. ఈ విషయమై సర్పంచ్ మాట్లాడుతూ... అటవీశాఖ అధికారులు స్పందించి తండాలను చిరుత పులి దాడుల నుంచి రక్షించాలని కోరారు. అవసరమైన నిఘా చర్యలు తీసుకుని కాపాడాలన్నారు. తండాలు అటవీ ప్రాంతం పక్కనే ఉండడంతో చిరుత పులి ఎప్పుడు దాడి చేస్తుందోనని తండా వాసులు భయపడుతున్నారని సర్పంచ్ తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరారు. సోమవారం ఉదయం ఫారెస్ట్ అధికారులు చిరుత దాడి సమాచారం తెలుసుకొని సంఘటన చేరుకొని పరిశీలించి చిరుత దాడిలో లేగా దూడలు చనిపోయిన రైతన్నకు ఆర్థిక సాయం అందేలా పై అధికారులకు రిపోర్ట్స్ చేసామని మృతి చెందిన పశువులు పంచనామ నిర్వహించే, మండల పశు వైద్య అధికారి తెలిపిన పంచనామ రిపోర్ట్స్ ప్రకారం పశువుల ఖరీదు రూపాయలు బాధిత రైతులు బ్యాంకు అకౌంటు లోకి ,ఫారెస్ట్ శాఖ వారం రోజుల్లోపు ,బాధితుడు అకౌంట్లోకి డబ్బులు వస్తాయని ఆయన తెలియజేస్తూ తాడ్వాయి వివిధ గ్రామాల రైతులకు ఫారెస్ట్ అధికారులు తెలియజేస్తూ, గ్రామ శివారు దట్టమైన చెట్లు అడవి ప్రాంతాలలో కాల్వలో వాగులు నీటి కుంటలు సంచరిస్తున్న చిరుత నీరు తాగడానికి వస్తుందని రైతులు జాగ్రత్త వహిస్తూ పశువులను గ్రామంలో పశువులను కట్టు వేసుకోవాలని, వ్యవసాయ పనులకు వెళ్లే ముందు రైతులు మేకల మంద కాపరి తగు జాగ్రత్తలో ఉండాలని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సిఐ, వినోద్, ఫారెస్ట్ బీట్ అధికారి తెలిపారు.




# స్టాక్ మార్కెట్ క్రాష్..!

(స్టేట్ బ్యూరో, ఇదీ సంగతి)

సోమవారం దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలతో ట్రేడింగ్‌ను ప్రారంభించాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ ఏకంగా 800 పాయింట్లకు పైగా కుప్పకూలగా.. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ కూడా 250 పాయింట్లకు పైగా నష్టపోయింది. ఇరాన్ సంక్షోభం కారణంగా అంతర్జాతీయంగా ఇంధన సరఫరా దెబ్బతింటుందనే భయాలతో ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున విక్రయాలకు మొగ్గు చూపడం, ముఖ్యంగా ఐటీ, బ్యాంకింగ్, ఆటోమొబైల్ రంగానికి చెందిన కీలక షేర్లు ఒత్తిడికి లోనవడంతో కేవలం ఒక్క రోజులో ఇన్వెస్టర్ల లక్షల కోట్ల రూపాయల సంపద ఆవిరైపోయింది.

**రూపాయి విలువ రికార్డు స్థాయి పతనం**

మరోవైపు, అంతర్జాతీయ మార్కెట్లో చమురు దిగుమతుల ఖర్చులు పెరగడం, డాలర్‌కు డిమాండ్ విపరీతంగా పెరగడంతో భారత రూపాయి (ఐఎన్ఆర్) విలువ చరిత్రలో ఎన్నడూ లేనంత ఘోరంగా పతనమైంది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ. 96.32 కి పడిపోయి సరికొత్త ఆల్‌టైమ్‌లో రికార్డును నమోదు చేసింది.

# ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ



(నిజామాబాద్, ఇదీ సంగతి)

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 150 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, దిలీప్ కుమార్, డీఆర్ఓ గీత, డీఆర్డీఓ సాయన్న, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

**ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక**

**జిల్లా స్థాయి కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు**

కాగా, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 22న నిర్వహించనున్న జిల్లా స్థాయి కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో ప్రజా పాలన సభలను విజయవంతంగా నిర్వహించామని, అదే స్ఫూర్తితో జిల్లా స్థాయి కార్యక్రమాన్ని అట్టహాసంగా జరిగేలా పరస్పర సమన్వయంతో, ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.